క్లుప్తంగా

అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

చింతూరు: ఆదివాసీలు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి సాగుకు ఐటీడీఏ ద్వారా ఆర్థిక సాయం అందించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చింతపండు, కొండచీపుళ్లు, కరక్కాయలు, పసుపు, జీడిగింజలు, రాజ్మా, చిక్కుడు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు. జీడి, జాబ్రా, చీపురు, పసుపు, దబ్బతోటలు అభివృద్ధి చేసుకునేందుకు ఐటీడీఏ ద్వారా ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దళారుల దోపిడీని అరికట్టేందుకు ఐటీడీఏ అధికారులు తగిన చర్యలు తీసుకుని ఆదివాసీలకు మంచి ధర దక్కేలా కృషి చేయాలని దూలయ్య కోరారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

కొయ్యూరు: కాకరపాడు నుంచి కొయ్యూరు వరకు మంజూరైన మరమ్మతు పనులను శనివారం వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, కూటమి నేత ప్రసాద్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గుంతలు పూడ్చేందుకు రూ.12 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సర్పంచ్‌లు సింహాచలం, బాలరాజు, చీడిపాలెం ఎంపీటీసీ గంగాభవానీ, చిరంజీవి, ఆర్అండ్‌బీ జేఈ జయరాజ్ పాల్గొన్నారు.

శిశుమరణాల నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నర్సింగరావు

పాడేరు రూరల్(అరకులోయ రూరల్): మండల కేంద్రంలోని శనివారం జరిగిన కార్యక్రమంలో శిశు మరణాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ నర్సింగరావు గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్య ఉన్నా తక్షణమే సమీప ఆస్పత్రులకు తీసుకెళ్లి చికిత్స అందించాలన్నారు. నాటు వైద్యం జోలికి వెళ్లొద్దన్నారు. నిర్వాహకులు రవికుమార్, రమాదేవి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుంతలో పడి మూగజీవి మృతి



గూడెంకొత్తవీధి: కాఫీ బోర్డు అధికారులు తవ్వించిన బోరుబావి గుంతను పూడ్చకపోవడంతో అందులో ఓ మూగజీవి పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మాలిగుడ గ్రామానికి చెందిన గిరిజన రైతు ఎద్దు ఒకటి మేతకు వెళ్లింది. కాఫీ బోర్డు తోటల్లో ఓ బోరుబావి తవ్వి పూడ్చకుండా వదిలేశారు. దీంతో ఆ గోతిలో ఎద్దు పడి చనిపోయింది. అధికారులు నిర్లక్ష్యం వల్ల తమ ఎద్దు చనిపోయిందని తమకు నష్టపరిహారం ఇవ్వాలని బాధిత రైతు ఆవేదన చెందారు.

అక్రమ కట్టడాలపై కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

రంపచోడవరం: ఏజెన్సీలో ప్రభుత్వ భూములు అక్రమాలకు గురి కాకుండా రెవెన్యూ యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉండాలని కలెక్టర్ ఆదేశిస్తున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు మోడిద నూకరాజు ఆరోపించారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.

అజోల్లా సాగుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వీరాంజనేయులు

రంపచోడవరం: రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ ఆధ్వర్యంలో అజొల్లా సాగుపై వర్క్‌షాప్ నిర్వహించారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె వీరాంజనేయులు అజోల్లా సాగు, ఉపయోగాలు, పశువుల మేతను వివరించారు. పెంపకం గురించి వివరించారు. అజొల్లా యూనిట్‌ను డిగ్రీ కళాశాల బయాలజీ విద్యార్థులతో నిర్మించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్, అధ్యాపకులు సతీష్, ఉషారాణి, శ్రావణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చిలగడ దుంపల సాగు... లాభాలు బాగు

- మార్కెట్‌లో గిరాకీ
- గిట్టుబాటు ధరలు
- ఆనందంలో గిరిజన రైతులు

చింతపల్లి: గిరిజన రైంతాంగం చేపడుతున్న చిలగడ దుంపలకు ఈ ఏడాది మంచి గిట్టుబాటు ధర లభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పంట దిగుబడులు చింతపల్లి, జీకే వీధి మండలాల్లో సుమారు 200 ఎకరాల్లో సాగు చేశారు. చింతపల్లి మండలంలో చౌడుపల్లి, చినకొత్తూరు, చెరువూరు, చెదలపాడు, అన్నవరం, ముల్లిమెట్ట గ్రామాల్లోను, జీకే వీధి మండలంలో గూడెం, బోయపాలెం, దేవరాపల్లి ఏబులం, దుచ్చరిపాలెం తదితర గ్రామాల్లో పంట సాగు చేపడుతున్నారు.

గతేడాది ఈ పంటకు గిట్టుబాటు ధరలు రాక నిరాశ చెందారు. ఈ ఏడాది సంతల్లో చిలగడ దుంపకు గిట్టుబాటు ధర లభిస్తుండడంతో గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది 65, 70 కిలోల చిలగడ దుంప బస్తా దుంపలు రూ.600 నుంచి రూ.700 వరకు ధరలు పలికాయి. ఈ ఏడాది రూ.900 నుంచి రూ.1100 వరకు ధరలు ఉన్నట్టు గిరిజన రైతులు చెబుతున్నారు.

ఈ పంట దిగుబడులు జనవరి వరకూ కొనసాగుతాయంటున్నారు. ప్రస్తుతం ధరలు బాగున్నాయని, రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పండిన ఈ చిలగడ దుంపలకు ఉత్తరాధి రాష్ట్రాల్లో గిరాకీ ఉండడంతో జిల్లాలో పలు ప్రాంతాలతో పాటు తుని, కాకినాడ, రాజమహేంద్రవరం, విజయవాడ,గుంటూరు, బెంగుళూరు, చెన్నై తదితర నగరాలకు ఎగుమతి చేస్తున్నారు.



రవాణాకు సిద్ధం చేసిన దుంపల బస్తాలు

దుంపలు తయారీలో రైతులు

మండలంలో పండిన చిలగడ దుంపలను అమ్మకాలు సాగించే సిద్ధం చేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా దుంపలను సమీపంలోని గెడ్డలలో శుభ్రం చేసి బస్తాల్లో నింపి తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. మైదాన ప్రాంతాలకు వాహనాల ద్వారా తరలిస్తున్నారు. రైతులకు ఈ ఏడాది అధిక మొత్తంలో గిట్టుబాటు ధర లభించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



చిలగడ దుంపలను గెడ్డలో శుభ్రం చేస్తున్న దృశ్యం

ఆదాయం బాగుంది



చిలగడ దుంపలు సాగును ఎకరా భూమిలో పంటను చేపట్టాను. గతేడాది రూ.20 వేలు కూడా రాలేదు. పంట ఖర్చులు పొందలేక పోయాం. ఈ ఏడాది 2.5 టన్నుల దిగుబడి వచ్చింది. ఇప్పటివరకు రూ.50 వేల ఆదాయం పొందాను. ఈ ఏడాది గిట్టుబాటు ధరలతో ఆదాయం బాగుంది.

గెమ్మెలి శోభన్‌బాబు, రైతు, చినకొత్తూరు గ్రామం

ఆశాజనకంగా ధరలు



ఈ ఏడాది చిలగడదుంపలను వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. అదీ కాకుండా దిగుబడులు ప్రారంభ సమయం కావడంతో వ్యాపారులు 60, 70 కిలోల బస్తా దుంపలను రూ.950 నుంచి రూ.1100 వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఆశాజనకమైన ధరలతో రైతులందరూ ఆనందంగా ఉన్నాం.

– కిల్లో రవీంద్ర, రైతు రింతాడ గ్రామం

శ్రమదానంతో రహదారి నిర్మాణం



శ్రమదానంతో రహదారిని నిర్మించుకుంటున్న గిరిజనులు

గూడెంకొత్తవీధి: ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఆశించకుండా తమ గ్రామానికి తామే రహదారిని నిర్మించుకోవాలని భావించారు ఆ గిరిజనులు.. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరాపల్లి పంచాయతీలోని మారుమూల ఉన్న మెట్టగుడ గ్రామానికి రహదారి సదుపాయం లేదు.ఎన్నిసార్లు అధికారుల వద్ద గ్రామస్తులు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో గిరిజనులంతా ఏకమై శ్రమదానంతో రహదారిని నిర్మించుకోవాలని నిర్ణయించారు. కొండను చదును చేసి రహదారి పనులను శనివారం ప్రారంభించుకున్నారు. అధికారులు ఇప్పటికైనా తమ గ్రామానికి తాత్కాలిక రహదారి నిర్మించాలని, తాము చేసుకున్న పనులను ఉపాధి పథకంలో చేర్చి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ సూర్యకుమారి

గూడెంకొత్తవీధి: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యకుమారి అన్నారు. మండలంలోని రింతాడ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సీడీపీవో లక్ష్మీదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, హెచ్‌ఎం పాపాయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఏకలవ్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణారావు తదితరులు పాల్గొన్నారు. జీకే వీధి బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం పావని తదితరులు పాల్గొన్నారు. పెదవలసలో వార్డెన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మారేడుమిల్లి: వై.రామవరం మండలం దారగడ్డ గ్రామ సమీపంలోని ఘాట్ రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సెల్ టవర్ నిర్మాణ పనులు చేస్తున్న కొందరు గుర్తేడు గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఇందులో భాగంగా కారులో ఐదుగురు వ్యక్తులు శనివారం సెల్‌టవర్ పనుల నిమిత్తం దారగడ్డ గ్రామం వెళ్తుండగా మార్గ మధ్యలో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో మండపేట గ్రామానికి చెందిన రాజు (36) అనే వ్యకికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని గుర్తేడు పీహెచ్‌సీకి తరలించగా మృతి చెందాడు.

పిల్లల చదువుపై పర్యవేక్షణ అవసరం

- సందడిగా పేరెంట్స్–టీచర్స్ సమావేశాలు
- ముస్తాబైన పాఠశాలలు
- విద్యార్థులకు పోటీలు.. బహుమతులు అందజేత
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అరుకులోయ టౌన్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్–టీచర్స్ సమావేశాలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. పాఠశాలలను అందంగా అలంకరించారు. విద్యార్థులు కార్యక్రమం అతిథులను, అధికారులను, తల్లిదండ్రులను పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఈవోలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విద్యావేత్తలు, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల చదువుపై దృష్టి సారించాలన్నారు. క్రమ శిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివాలని సూచించారు. ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల స్థితిగతులపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పాఠశాలల పరిస్థితులు, ప్రధాన సమస్యలు తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఉపయోగమన్నారు. పిల్లల ప్రొగ్రెస్‌పై ప్రత్యేక కార్డులు, విద్యా విధానంపై సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల, ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. అరకులోయలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో లవరాజు, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, ఎంఈవోలు త్రినాథరావు, భారతీరత్నం, సీడీపీవో శారద, హెచ్‌ఎంలు మోహనరావు, కెందు, మూర్తి, నారాయణరావు, దయానిధి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలోని చిలకలగెడ్డలోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్, ఎంపీపీ శెట్టి నీలవేణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి పనుల కోసం రూ.20వేలు అందజేశారు.

హుకుంపేట: మండలంలో జరిగిన కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, జీసీడీవో రాష్ట్ర పరిశీలకురాలు సూర్యకుమారి, ఎంఈవోలు సోమేలి చెల్లయ్య, ఈశ్వరరావు, హెచ్‌ఎంలు మీనా, బాలాజీ, సువర్ణరాజు, ప్రిన్సిపాల్ జయప్రద తదితరులు పాల్గొన్నారు.



దేవరపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో విశ్వనాథ్

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో శ్రీసాయిహర్ష, ఎంఈవో కృష్ణమూర్తి, పశువైద్యాధికారి సౌజన్యదేవి, హెచ్‌ఎంలు నిర్మల, మాణిక్యాలరావు, రాజేశ్వరి, ప్రకాశ్, లక్ష్మీ తదితరులు పాల్గన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ చటారి జానకమ్మ, ఎంఈవో సుందరరావు, జీసీడీవో సూర్యకుమారి, ప్రిన్సిపాల్ భవానీ, ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్‌కుమార్ సింగ్, సర్పంచ్‌లు గీత, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్(అరకులోయ రూరల్): లగిసపల్లిలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, సర్పంచ్ పార్వతమ్మ, ఎంపిటీసీ సభ్యుడు రామకృష్ణపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ అంబటి నూకాలు, సర్పంచ్ పీటా సింహాచలం, జీసీసీ మాజీ చైర్మన్ ప్రసాద్, హెచ్‌ఎంలు భక్తవత్సలమూర్తి, బాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో తేజ్‌రతన్, సర్పంచ్ కిముడు రాంబాబు, మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంఈవో బాబూరావు పడాల్, సర్పంచ్‌లు సీదరి కొండబాబు, రామకృష్ణ, ఏవో పాత్రుడు,పీఆర్ ఏఈ మాణిక్యం, ఎంపీటీసీలు విజయకుమారి, సన్యాసిదొర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పాంగి దుర్జో, ఎంపీటీసీ సభ్యుడు సాంబమూర్తి , ఉప సర్పంచ్ ప్రసాద్, ఎస్ఐ రవీంద్రనాథ్, హెచ్‌ఎం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, జెడ్పీటీసీ బాలయ్య, హెచ్‌ఎం కొండలరావు, వార్డెన్ నూకరత్న తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వంశీ కుంజం తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎంఈవోలు సూరయ్యరెడ్డి, సత్యనారాయణదొర, హెచ్‌ఎంలు గోపాలకృష్ణ, రాజ దినకర్, ప్రిన్సిపాళ్లు సుబ్రహ్మణ్యం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: గౌరీదేవిపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో సరియం రాజులు, హెచ్‌ఎం శేఖర్ , పీహెచ్‌సీ వైద్యుడు దేవినాగ్, ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్, వార్డెన్ పవన్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లి, దేవరపల్లిలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



హుకుంపేటలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న అధికారులు



సీలేరులోని సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు



అరకులోయలోని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తదితరులు



డుంబ్రిగుడలో తల్లిదండ్రులు, విద్యార్థులు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



పాడేరులో విద్యార్థుల తల్లిదండ్రులను స్వాగతం పలుతున్న ఉపాధ్యాయులు, సిబ్బంది



జి.మాడుగులలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



జి.మాడుగులలో మాట్లాడుతున్న ఎంపీడీవో తేజ్‌రతన్



అప్పలరాజుపేటలో వంట ఆయా రాజులమ్మకు బహుమతి ఇస్తున్న తల్లిదండ్రులు



గౌరీదేవిపేట హైస్కూల్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న ఎంఈవో రాజులు



చింతపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్ వేదికపై జెడ్పీటీసీ బాలయ్య తదితరులు



పాఠశాల యాజమాన్యానికి నగదును అందజేస్తున్న శ్రావణ్‌కుమార్

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి



రాజవొమ్మంగిలో పూజలు చేస్తున్న భక్తులు

రాజవొమ్మంగి/కొయ్యూరు: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు, అభిషేకాలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. సర్పాల వల్ల ఎటువంటి ఆపదలు లేకుండా కాపాడాలని కోరుతూ పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలని వినతి



రన్నింగ్ రూమ్ ఇన్‌చార్జికి వినతిపత్రం అందజేస్తున్న ఉమామహేశ్వరరావు, కార్మికులు

అరకులోయటౌన్: ఈస్ట్‌కోస్ట్ రైల్వే అరకులోయ ఏడీఎన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్,రన్నింగ్ రూమ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, రన్నింగ్ రూమ్లలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి రైల్వే రన్నింగ్ రూమ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడారు. రైల్వేలో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులకు కనీస వేతన వేతనం రూ. 26వేలు చెల్లించాలని, ఐదేళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు రైల్వే కాంట్రాక్టు చట్టం ప్రకారం జీతాలు చెల్లించకుండా కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని సోమవారం విశాఖ రైల్వే డీఆర్ఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు. మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతి ఆచూకీ లభ్యం

రంపచోడవరం: గుడివాడలో రైసు మిల్లు యాజమాని లక్ష్మణప్రసాద్ బంధులకు ఇంటికి పనికి వెళ్లి తప్పిపోయిన శాంతి సుదీర్ఘ కాలం తరువాత వేములకొండ సర్పంచ్ కొమరం పండుదొర చొరవతో ఇంటికి చేరుకుంది. అక్కడ పనిచేస్తుండగా 2017లో బాలిక తమ ఇంటి నుంచి వెళ్లిపోయిందని యాజమాని విజయవాడ పటమట స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాలిక కోసం గాలింపు చేపట్టారు. అప్పటి నుంచి బాలిక కోసం వెతుకుతుండగా ఏడు సంవత్సరాలు తరువాత దేవీపట్నం మండలం తున్నూరు గ్రామంలో ఉన్నట్టు సర్పంచ్‌కు సమాచారం తెలియడంతో అమ్మాయి వివరాలు విజయవాడ పోలీస్‌కు తెలిపారు. అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పగించారు. బాలిక ఆచూకీని కనిపెట్టడంతో వైఎస్సార్‌సీపీ నాయకుడు రామకృష్ణదొర సహకారం అందించారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారావు

హుకుంపేట: పాడేరు ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన లేబ్ అసిస్టెంట్ అనూజ్ సింగ్ పటేల్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాపుల కృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజన ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగడం చాలా దారుణమని అన్నారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తు మైనర్ బాలికలపై అగయిత్యాలకు పాల్పడడంపై గిరిజన సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంత జరిగిన కూడా నిర్లక్ష్యం చేసిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనుత్ సింగ్ పటేల్‌పై పోక్సో కేసు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యుడిని కఠినంగా శిక్షించాలన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు



బూసుకొండలో పరీక్షలు చేస్తున్న డాక్టర్ మస్తాన్‌వల్లీ

సీలేరు: దుప్పులవాడ సచివాలయం పరిధిలో బూసుకొండ, వి.కొత్తూరు. వలసగెడ్డ, శాండికోరి, కొత్తవలస గ్రామాల్లో సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్‌కె మస్తాన్‌వల్లీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్య పర్యవేక్షణాధికారి జోజిబాబు ,హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు ,104 వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.